

గుడిచుట్టూ ఉత్సాహంగా.. ఎడ్లబండ్ల ప్రదక్షిణ

వైభవంగా వీరనారాయణుడి పరుష

గుడి చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షిణ



గద్దెమీద పూజలు అందుకుంటున్న వీరనారాయణస్వామి

ముదిగుబ్బ, మార్చి 9: సంకేపల్లి సమీపంలోని పరషమాన్ల వద్ద వీరనారాయణస్వామి పరష మహోత్సవం శనివారం వైభవంగా సాగింది. వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గుడిచుట్టూ ఎడ్లబండ్లను పోటాపోటీగా ప్రదక్షిణ చేయించారు. ట్రాక్టర్లు, బొలేరోలు, ఇతర వాహనాలను సైతం ప్రదక్షిణ చేయించారు. రైతులు ఎడ్లబండ్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రదర్శించారు. వాటిని చూసేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. పరుషలో స్వామివారిని దర్శించుకుంటే కోర్కెలు ఫలిస్తాయని, సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. సంకేపల్లి, కమ్మవారిపల్లి, బీడిమఱ్రికొట్టాల, బీడి మఱ్రి, గుంజేపల్లి, గాండ్లవారిపల్లి, కొడవండ్లపల్లి తదితర గ్రామాలలో వీరనారాయణస్వామి పరషను గొప్పగా జరుపుకుంటారు. స్వామివారికి ఎలువగంపలు, పాలకావడులతో తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. బత్తలపల్లి, తాడిమఱ్రి, బుక్కపట్నం, కొత్తచెరువు తదితర మండలాల నుంచి ఎడ్లబండ్లతో తరలివస్తారు. వీటిని పన్నారపు బండ్లు అని పిలుస్తారు. గతంలో కన్నా ఈ ఏడాది భక్తులు ఎక్కువగా రావడం విశేషం. గద్దె ప్రాంతంలో స్వామివారిని దర్శించుకొనే వారి కోసం బారికెడ్లు ఏర్పాటు చేశారు. పరషకు వచ్చిన భక్తుల కోసం అన్నదానం చేశారు. ముదిగుబ్బ సీఐ యతీంద్ర ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

భానుపల్లకిలో సిద్దేశ్వరుడు

ప్రత్యేక అలంకరణలో స్వామివారు..



మడకశిర టౌన్, మార్చి 9: హేమావతి క్షేత్రంలో హెంజేరు సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం భానుపల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామివారికి ఉదయం 5.30 గంటలకు త్రికాల పూజలు, 8 గంటలకు రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు అఖండ భజన, సంకీర్తన, స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. వేడుకలకు తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదానం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అగ్నిగుండ మహోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమానికి ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు తాగునీరు, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేశారు.



స్వామివారిని రథం వద్దకు తోడ్కొని వస్తున్న వేద పండితులు, భక్తులు



జనసందోహం మధ్య రథోత్సవం

లేపాక్షిలో ఘనంగా రథోత్సవం

బ్రహ్మరథంపై ఆదిదంపతులు



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న తెలుగు తమ్ముళ్లు

లేపాక్షి, ఫిబ్రవరి 9: శివపార్వతుల బ్రహ్మోరథోత్సం లేపాక్షిలో శనివారం వైభవంగా జరిగింది. మహాశివరాత్రి బ్రహోత్సవాలలో భాగంగా లేపాక్షి ఆలయంలో శివపార్వతులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బ్రహ్మరథోత్సవం నేపథ్యంలో వేద పండితులు శనివారం మహాయజ్ఞం నిర్వహించారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను లేపాక్షి ఆలయం నుంచి రథం వద్దకు తోడ్కొని వచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన రథోత్సవంలో ఆశీనులనుగావించారు. వేలాది మంది భక్తుల నడుమ స్వామి, అమ్మవారు లేపాక్షి ప్రధాన వీధుల్లో ఊరేగారు. రథోత్సవాన్ని తిలకించేందుకు ఉమ్మడి జిల్లా నుంచేకాకుండా కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. హిందూపురం రూరల్ సీఐ ఈరన్న ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుకలకు వచ్చిన భక్తులకు దాతలు అన్నదానం చేశారు. వేసవి నేపథ్యంలో పానకం, మజ్జిగ, మంచినీటిని అందజేశారు.

నేడు ముత్యాల పల్లకి సేవ

దుర్గా వీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం ముత్యాల పల్లకి సేవ నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కీలుగుర్రాల ప్రదర్శన, సింహవాహనోత్సవం, చండీయాగం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని ఈఓ నరసింహమూర్తి కోరారు.

కాటకోటేశ్వరుడి అగ్నిగుండ ప్రవేశం



పూజలందుకుంటున్న కాటకోటేశ్వరుడు

క్షేత్రంలో ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

తాడిమఱ్రి, మార్చి 9: మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా కాటకోటేశ్వర క్షేత్రంలో శనివారం అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని, ఆభరణాలను ఎలువగుంపపై కొలువుదీర్చి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం స్వామివారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటుచేసిన అగ్నిగుండంలో ప్రవేశం చేయించారు. స్వామివారి మూలవిరాట్ ఎదురుగా ఉత్సవ విగ్రహాలను, గుర్రపు బొమ్మలను కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. అంతటితో శివరాత్రి ఉత్సవాలకు ముగింపు పలికారు. ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భోజనం పెట్టారు. ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ క్రిష్ణంరాజు నాయక్, ఎస్ఐ నాగస్వామి ఆధ్వర్యంలోబందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుకల నేపథ్యంలో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో హోరెత్తింది.



భక్త జనుల నడుమ అగ్ని గుండ ప్రవేశం

సొంత భవనాలు కలేనా..!

కొత్త జిల్లాలో అధికారులు, సిబ్బంది కష్టాలు

చాలాచోట్ల కుర్చీలు కూడా కరువే..!

రెండేళ్లు కావస్తున్నా మార్పు లేదు

వైసీపీ కార్యాలయం మాత్రం రెడీ..!



పరాయి పంచన ప్రభుత్వ కార్యాలయాలు

కొత్త జిల్లా కేంద్రంగా పాలన అర్భాటంగా ప్రారంభమై రెండేళ్లవుతోంది. ప్రభుత్వ జిల్లా కార్యాలయాలకు పక్కా భవనాలు కలగానే మారింది. మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పైసా ఇవ్వలేదు. దీంతో పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. ఇంకా చాలా శాఖలు అనంతపురం కేంద్రంగానే పనిచేస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ భవన సముదాయ నిర్మాణం కోసం భూమిని గుర్తించారు. కానీ పనులు మొదలు కాలేదు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో పుట్టపర్తి రూపురేఖలు మారుతాయని భావించిన ప్రజలకు నిరాశే మిగిలింది. జిల్లా ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటును గాలికి వదిలేసి.. వైసీపీ జిల్లా కార్యాలయానికి మాత్రం రూ.20కోట్ల విలువైన రెండు ఎకరాల భూమిని కారుచౌకగా ఇచ్చేశారు. ఆ పనులు మాత్రం జోరుగా సాగుతున్నాయి.

- పుట్టపర్తి, ఆంధ్రజ్యోతి

పరాయి పంచనే..

పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లాను 2022లో ఏప్రిల్ 4న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొత్త జిల్లాలో పరిపాలన మొదలైనా పెద్దగా మార్పు కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం మినహా ఏ కార్యాలయంలోనూ కనీస వసతులు లేవు.



సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సమకూర్చిన భవనాల్లో జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు

జిల్లా కార్యాలయాలు ఇరుకు గదుల్లో, ఇబ్బందికర వాతావరణంలో ఏర్పాటు చేశారు. దీంతో అధికారులు, సిబ్బంది ఉమ్మడి జిల్లా కేంద్రం నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. చాలామంది విధులకు వచ్చామా.. వెళ్లామా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పుట్టపర్తితోపాటు ఎనుమలపల్లి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కొత్తచెరువు, బుక్కపట్నం, మామిళ్లకుంట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యాలయాల్లో అధికారులకే కుర్చీలు లేవంటే.. పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఒకరు కూర్చుంటే మరొకరు నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచనే అధికారులు, సిబ్బందిలో కనిపించడం లేదు.

పక్కా భవనాలేవీ..?

పుట్టపర్తితోపాటు బుక్కపట్నం, కొత్తచెరువు ప్రాంతాల్లో జిల్లా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు సమాకూర్చిన భవనాల్లోనే 90శాతం ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. పుట్టపర్తి సంగీత కళాశాలలో కలెక్టరేట్, సత్యసాయి ధర్మశాలలో ఎస్పీకార్యాలయం, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా 11 ప్రభుత్వ కార్యాలయాలు, పుట్టపర్తి పరమట ద్వారం దీనజనోద్ధరణ భవన సముదాయంలో 20 జిల్లా కార్యాలయాలను ఏర్పాటు చేశారు. కొత్తచెరువు, బుక్కపట్నం, ఎనుమలపల్లి, కర్ణాటక నాగేపల్లి వద్ద జిల్లా ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాయాలు తప్పిస్తే మిగతా కార్యాలయాల్లో అరకొర వసతులే ఉన్నాయి. ఓ టేబుల్, ఓ కుర్చీ మినహా ఏమీ లేవు. ఒక అధికారి కూర్చంటే మరొకరు నిలబడాల్సిందే. బాత్ రూమ్‌లు సరిగాలేవు. చిన్న గదుల్లోనే సర్దుకోవాల్సివస్తోంది. కప్పలబండ పొలంలో కలెక్టరేట్ భవన సమాదాయాన్ని నిర్మించేందుకు భూమిని గుర్తించారు. కానీ నేటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు లేవు. దీంతో సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సమాకూర్చిన భవనాల్లో పాలన సాగుతోంది.

ఎయిర్‌పోర్టు జోన్‌లో..

వైసీపీ కార్యాలయానికి ఇచ్చిన రెండు ఎకరాల భూమి విమానాశ్రయం ప్రధాన ద్వారం ముందే ఉంది. సత్యసాయి విమానాశ్రాయం ఎయిర్ పోర్టు జోన్ ఏరియా ప్లాన్‌ను పుట్టపర్తి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ 2009, ఆగస్టు 18న రూపొందించింది. ఎయిర్ పోర్టు ప్రధాన ద్వారం ముందు ఉన్న సర్వే నంబర్ 666లో వైసీపీ కార్యాలయానికి కేటాయించిన భూమి.. ఎయిర్ పోర్టు జోన్ పరిధిలోకి వస్తుంది. ఎయిర్ పోర్టు జోన్ నిబంధనలను పక్కనబెట్టి, అధికారులే దగ్గరుండి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. ఎయిర్ పోర్టు జోన్ పరిధిలో చిన్న నిర్మాణం చేపట్టేందుకూ అనుమతి ఇవ్వని పుడా.. వైసీపీ కార్యాలయ భవనం గురించి నోరు మొదపడం లేదు. పైగా ఎయిర్‌పోర్టు అథారిటీపై నెటేస్తోంది. వైసీపీ కార్యాలయం భవనం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్న తీరు చూస్తే.. వారికి అన్ని అనుమతులు లభించినట్లే కనిపిస్తోంది. ఈ అంశం గురించి పుడా, ఎయిర్‌పోర్టు అథారిటీ స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

రూ.20 కోట్ల భూమిలో నిర్మిస్తున్న వైసీపీ జిల్లా కార్యాలయ భవనం



వైసీపీ కార్యాలయానికి రూ.20 కోట్ల భూమి

వైసీపీ జిల్లా కార్యాలయ భవన నిర్మాణానికి పుట్టపర్తి విమానాశ్రయ ముఖద్వారం ముందు రూ.20 కోట్ల విలువైన రెండు ఎకరాల భూమిని కేటాయించారు. ప్రధాన రహదారిపై.. సర్వే నంబర్ 666-6ఏ-1,7ఏలోని ఈ భూమిని 2022 మే 18న ప్రభుత్వం భూకేటాయించింది. అంటే కొత్త జిల్లా ఏర్పడిన నెలకే అన్నమాట. ఈ భూమిని కారుచౌకగా 33 ఏళ్ల లీజు ప్రతిపాదికన అప్పగించారు. ఏడాదికి ఎకరానికి రూ.1000 చొప్పున లీజుకు ప్రభుత్వం కేటాయించడం విమర్శలకు తావిచ్చింది. అదే ఏడాది డిసెంబరు 5న రెవెన్యూ శాఖ భూమిని అప్పగించగా, వెనువెంటనే భూమి చదును పనులను ప్రారంభించారు. చిన్నపాటి గుట్టను తొలగించి, రూ.5 కోట్ల పార్టీ నిధులతో భవన నిర్మాణ మొదలుపెట్టారు.

ఆలయం వద్ద ఆధిపత్యపోరు

లేపాక్షి ఆలయ ఈఓ, చైర్మన్‌పై దాడికి యత్నం

తాము రాకనే వేడుకలు ఎలా ప్రారంభిస్తారని ఫైర్

విచక్షణ కోల్పోయి.. భక్తుల నడుమ బూతు పురాణం

వైసీపీలో వర్గపోరే గొడవకు కారణం



వైసీపీ నాయకుల గుంపు నుంచి బయటకు వెళ్లిపోతున్న ఈఓ, ఆలయ కమిటీ చైర్మన్‌ను ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు

హిందూపురం, మార్చి 9: లేపాక్షి బ్రహ్మోత్సవాలలో తమకు ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపిస్తూ దేవదాయశాఖ అధికారి, ఆలయ కమిటీ చైర్మన్‌ను వైసీపీ నాయకులు పరుష పదజాలంతో దూషించారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో బూతుపురాణం వినిపించారు. వారిపై దాడికి యత్నించారు. దీంతో ఆలయ ఈఓ నరసింహమూర్తి కన్నీటిపర్యంతం అయ్యారు. లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర, వీరభద్రస్వామి బ్రహ్మరథోత్సవం శనివారం జరిగింది. అర్చకులు సూచించిన సమయానికి ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి రథం వద్దకు తీసుకువెళ్లి అధిష్టింపజేశారు. ఆ తరువాత రథాన్ని లాగడానికి భక్తులు సిద్ధమయ్యారు. నిబంధనల ప్రకారం దేవదాయశాఖ అధికారి ఉత్సవ విగ్రహాలవెంట రథం వద్దకు వెళ్లాలి. అదే సమయంలో వైసీపీ జెడ్పీటీసీ శ్రీనివాస రెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, స్థానిక సర్పంచ్ ఆదినారాయణ మరికొంత మంది అధికార పార్టీ నాయకులు అక్కడకు చేరుకున్నారు. తాము రాకనే ఉత్సవ విగ్రహాలను రథం వద్దకు ఎలా తీసుకువెళ్లారని తిట్లదండకం అందుకున్నారు. ఏటా స్థానిక ప్రజాప్రతినిధులు వచ్చాకనే విగ్రహాలను గుడి నుంచి రథం వద్దకు తీసుకువెళతారని, గ్రామ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు కండువాలు కప్పిన తరువాతే ఈ వేడుక మొదలవుతుందని వారు ఈఓతో అన్నారు. 'కొడకా.. ఈ సారి మేమురాకనే తీసుకెళ్లారు. ఎట్ల తీసుకెళతారు..?' అని దూషించారు. దీంతో రథం వద్ద ఉన్న ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్‌కు ఈవో ఫోన్‌చేసి, ఆలయం వద్దకు రావాలని కోరారు. చైర్మన్ అక్కడకు వెళ్లగానే అధికార పార్టీ నాయకులు మరింత రెచ్చిపోయారు. 'అడ్డదారిలో వచ్చావు.. అడ్డదారిలోనే పోతావు' అని ఆలయ కమిటీ చైర్మన్‌ను హెచ్చరించారు. 'మా కళ్లెదురుగా కనబడితే చంపేస్తాం' అని ఈఓను బెదిరించారు. దీంతో అక్కడున్నవారు ఈఓను ఆలయంలోకి తీసుకెళ్లారు. ఆ సమయంలో ఈఓతోపాటు ఆయన వెంట ఉన్న వ్యక్తిపై దాడికి యత్నించారు. 'ఆ లం.. కొడుక్కి అన్నీ తెలుసు. పొగరుతో మేము వచ్చేదాకా ఉండకుండా దేవున్ని ఎత్తించాడు..' అని ఈఓను దూషించారు. వారి దూషణలకు తీవ్ర మనస్తాపం చెందిన ఈఓ.. బోరున విలపిస్తూ దూరంగా వెళ్లిపోయాడు. 'ఇప్పుడే గుడికి వాకిలి వేసేవాడిని. బాగుండదని వదిలేశాను. స్థానిక ప్రజాప్రతినిధికి విలువ ఇవ్వరా..?' అని సర్పంచ్ ఊగిపోయారు. లేపాక్షిలో శుక్రవారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు వీఐపీ పాసులు తెలుగుదేశం పార్టీవారికి ఎలా ఇస్తారని మండిపడ్డారు. స్థానికంగా ఉన్నవారికి ఎవరికైనా ఆలయ కమిటీలో చోటు కల్పించారా అని ఆలయకమిటీ చైర్మన్‌ను నిలదీశారు. దీంతో చేసేదిలేక ఆలయ కమిటీ చైర్మన్ రథం వద్దకు, ఈఓ ఆలయంలోకి వెళ్లిపోయారు.

వర్గపోరు కారణంగానే..

లేపాక్షి ఆలయ కమిటీలో అధికార పార్టీలోని ఓ వర్గానికి చోటు కల్పించారు. దీంతో మరో వర్గం మొదట్నుంచి గుర్రుగా ఉంది. ఈ నేపథ్యంలో వేడుకలలో తమకు ప్రాధాన్యం ఇవ్వలేదని ఆలయ కమిటీ చైర్మన్, ఈఓను వైసీపీ వ్యతిరేకవర్గం టార్గెట్ చేసింది. బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలో ఆలయం వద్ద అధికార పార్టీవారు వ్యవహరించిన తీరుపై భక్తులు విస్మయం వ్యక్తం చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాలశ్రీరామ్



పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, మార్చి 9: 'నాకు పదవులు, భవిష్యత్తు కన్నా నన్ను నమ్మి నా వెంట నడిచిన కార్యకర్తలే ముఖ్యం.. వారికి ఎప్పుడూ అండగా ఉంటా' అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ధర్మవరం కార్యకర్తలు తన వెంట నడిచారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన ధర్నాలు, ఆందోళనలు, దీక్షలలో కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారని, అలాంటి వారికి తానెప్పుడూ అండగా ఉంటానని అన్నారు. పోలీసులు అక్రమ కేసులు బనాయించినా, ధైర్యంగా తన వెంట నడిచారని అన్నారు. పార్టీని గెలిపించి, అధికారంలోకి తీసుకువస్తే కార్యకర్తలకు అధిక ప్రాధాన్యమిచ్చి వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ
వివాహిత మృతి

బత్తలపల్లి, మార్చి 9: మండల పరిధిలోని డి.చెర్లోపల్లి వద్ద శనివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని శైలజ(29) అనే మహిళ ప్రాణాలు కోల్పోయారు. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామానికి చెందిన మారుతి, తన భార్య శైలజతో కలసి శనివారం ముదిగుబ్బ మండలంలో జరిగే వీరనారాయణస్వామి పరుషకు బైక్‌పై బయలుదేరారు. డి.చెర్లోపల్లి వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన మరో బైక్‌పై వచ్చిన వ్యక్తి వీరి వాహనాన్ని ఢీ కొన్నాడు. దీంతో మారుతి, శైలజ కింద పడి గాయపడ్డారు. స్థానికులు వారిద్దరినీ 108లో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. శైలజను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మారుతికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స చేసి వైద్యులు ఇంటికి పంపారు. పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. కేసు న మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



శైలజ (ఫైల్)



అమిలినేని సురేంద్రబాబును సన్మానిస్తున్న మైనార్టీలు

ప్రజల మద్దతుతో విజయం సాధిస్తాం

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం మార్చి 9: ప్రజల మద్దతుతో నియోజకవర్గంలో టీడీపీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. శనివారం ప్రజావేదిక వద్ద ఐదు మండలాల కన్వీనర్లు కలిసి వచ్చి టీడీపీ విజయానికి శాయశక్తులా కృషి చేస్తామని ప్రకటించారు. పట్టణంలో ఉన్న మైనార్టీల ఇళ్ల వద్దకు వెళ్లి టీడీపీ విజయానికి కృషి చేయాలని అమిలినేని సురేంద్రబాబు కోరారు. ఈ సందర్భంగా వారంతా పూల మాలలు, శాలువాలతో ఆయన్ను సన్మానించారు. అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో గొప్ప మార్పు వస్తుందన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి టీడీపీ మేనిఫెస్టోలో చోటు కల్పించారన్నారు. అమిలినేని యశ్వంత్ మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును బాగు చేయడం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలన్నా చంద్రబాబు తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, మల్లికార్జున, శర్మాస్ వలి, మండల కన్వీనర్లు శివన్న, శ్రీరాములు, గోళ్ల వెంకటేశ్వర్లు, ధనుంజయ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ప్రజావేదిక నుంచి మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు తనయుడు అమిలినేని యశ్వంత్

వైభవంగా సిద్ధేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఉరవకొండ, మార్చి 9: మండలంలోని పెద్దముష్టూరు గ్రామంలో సిద్ధేశ్వర స్వామి రథోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారి మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, పూజలను చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తిని రథంపై ఉంచి, ఆలయం చుట్టూ రథాన్ని లాగారు. రథంపైకి భక్తులు అరటిపండ్లు విసిరి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా జరుట్ల రామలింగేశ్వస్వామి రథోత్సవం



జరుట్ల రాంపురంలో ఉత్సమూర్తులను ఊరేగిస్తున్న భక్తులు

వజ్రకరూరు మండలంలోని జరుట్ల రాంపురంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా జరుట్ల రామలింగేశ్వస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని రథంపై అధిష్టింప జేశారు. ఆలయం నుంచి బసవన్న గుడి వరకూ రథాన్ని లాగి, తిరిగి రథాన్ని యథాస్థానానికి చేర్చారు.

రుద్రంపల్లిలో..

అశేష జనసందోహం నడుమ రథాన్ని లాగుతున్న భక్తులు



కుందుర్పి, మార్చి 9: మండలంలోని రుద్రంపల్లి గ్రామంలో వెలసిన పరమశివుడి రథోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు ఈశ్వర స్వామి రథోత్సవం నిర్వహించారు. భక్తులంతా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.



ప్రత్యేకాలంకరణలో పరమేశ్వరుడు

ఘనంగా అజ్జయ్యతాత రథోత్సవం



గోనబావిలో అజ్జయ్యతాత రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

గుమ్మఘట్ట, మార్చి 9: మండలంలోని గోనబావి గ్రామంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా శనివారం ఉదయం అవదూత అజ్జయ్యతాత రథోత్సవం ఘనంగా జరిగింది. కొండలో వెలసిన స్వామివారి గుడి నుంచి గోనబావి కొత్త కాలనీ వరకు రథాన్ని లాగారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

కమనీయం... శివపార్వతుల కల్యాణం

యాడికి, మార్చి9: మహశివరాత్రి సందర్భంగా శనివారం కోన రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. మధ్యాహ్నం స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహించారు. కోనుప్పలపాడు, ఓబులాపురం, కత్తిమానుపల్లి, కమలపాడు, యాడికి, కుందనకోట, నంద్యాల జిల్లా వంకమిట్టపల్లి, కౌలుపల్లి, బూరుగల, తండా తదితర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. యాడికిలోని భైరవలింగేశ్వరస్వామి, భోగలింగేశ్వరస్వామి, నాగలింగేశ్వరస్వామి ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. రాయలచెరువులోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, గౌరీశంకర ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.



పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి



కోన రామలింగేశ్వరుని రథోత్సవం

కలిసి పనిచేద్దాం.. పార్టీని గెలిపిద్దాం

టీడీపీ శింగనమల శ్రేణులకు కాలవ పిలుపు.. అసంతుష్ట నేతలతో విడివిడిగా సమావేశం





సమావేశానికి హాజరైన కార్యకర్తలు , మాట్లాడుతున్న జిల్లా టీడీపీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు

బుక్కరాయసముద్రం, మార్చి 9: శింగనమల నియోజకవర్గంలో టీడీపీ గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు సూచించారు. పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. అనంతపురం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కాలవ, పార్టీ పరిశీలకుడు గుర్రప్పనాయుడు, పార్టీ అభ్యర్థి బండారు శ్రావణీ శ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, ద్విసభ్యకమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, డేగల క్రిష్ణమూర్తి తదితరులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. అసంతుష్ట నాయకులతో మాట్లాడి, వచ్చే ఎన్నికల్లో కలిసి పనిచేయాలని సూచించారు. శింగనమలలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే.. ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఈ సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసినవారికి తగిన గుర్తింపు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు పోవాలని బండారు శ్రావణికి సూచించారు. చంద్రబాబు సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.

అందరికీ న్యాయం: శ్రావణి

నియోజకవర్గంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ ఖచ్చింగా న్యాయం చేస్తానని టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణి అన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటానని ఆమె అన్నారు. గతంలో చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉంటే మనుసులో ఉంచుకోవద్దని విజ్ఞప్తి చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఏ ఒక్కరినీ విస్మరించనని హామీ ఇచ్చారు. 'మీ ఆడబిడ్డగా ఉంటా.. అందరూ కష్టపడి పని చేద్దాం' అని అన్నారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు విశాలాక్షి, అశోక్, శ్రీనివాసులురెడ్డి, మారుతీ నాయుడు, సుదర్శన్ నాయుడు, బాలరంగయ్య, గేట్ క్రిష్టారెడ్డి, పరుశురామ్, దాసరి గంగాధర్, కుళ్లాయప్ప, ఆది, మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనారాయణ, ఎస్.నారాయణస్వామి, కేశన్న, సీనారాయణస్వామి, చంద్రశేఖర్‌నాయుడు, విజయ్, శివశంకర్‌రెడ్డి, పుల్లయ్య, అనిల్‌కుమార్ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల దారి మళ్లింపు

గుంతకల్లు, మార్చి9: డోన్ రూటులో జరుగుతున్న ట్రాక్ పనుల కారణంగా మూడు రైళ్లను దారిమళ్లించినట్లు రైల్వే అధికారులు శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. హౌరా-సత్యసాయి ప్రశాంతి నిలయం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (నెం. 22831) రైలును ఈ నెల 20న, దీని తిరుగు ప్రయాణపు రైలు (నెం. 22832)ను, పూరి-యశ్వంతపూర్ గరీబ్ రథ్ (నెం. 22883) రైలును 22న డోన్, గుత్తి స్టేషన్ల మీదుగా కాకుండా గుత్తి పోర్టు, ఎర్రగుంట్ల, నంద్యాల స్టేషన్ల మీదుగా దారి మళ్లించనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి గుత్తి, డోన్ స్టేషన్లలో దిగాల్సిన ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోవాలని తెలియజేశారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

కొత్తచెరువు, మార్చి 9: ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన ప్రథమ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 307 మంది గైర్హాజరయ్యారని ఆర్ఐఓ సురేశ్‌బాబు తెలిపారు. జిల్లాలోని 41 కేంద్రాలలో ప్రథమ సంవత్సరం గణితం 1బీ, జంతుశాస్త్రం-1 హిస్టరీ -1 పరీక్షలు జరిగాయన్నారు. 9033 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 307మంది గైర్హాజరు కాగా 8,726 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆర్ఐఓ తెలిపారు.

రేపు లేపాక్షిలో అప్రెంటిస్‌షిప్ మేళా

పుట్టపర్తి, మార్చి 9 : లేపాక్షిలోని ఐటీఐ కళాశాలలో ఈనెల 11న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రఘునాథ్‌రెడ్డి శనివారం ప్రకటించారు. ఇంటర్మీడియట్‌లో ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసిన వారు అప్రెంటిషిప్‌కు అర్హులని, అవసరమైనవారు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, బయోడేటా, రెండు పాస్‌పోర్టుసైజు ఫొటోలతో ఉదయం 9గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి సంప్రదించాలన్నారు. ఎంపికైన వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు స్టైఫండ్ ఇస్తామన్నారు. వివరాలకు ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి 9440258629 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

తగ్గని డెంగీ

అనంత ఆస్పత్రికి మరో ఐదుగురు

పల్లెల్లో అపరిశుభ్రతే జ్వరాలకు కారణం
పంచాయతీల్లో నిధుల కొరతతో సమస్య



శింగనమల కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్వర పీడితులు



సోదనపల్లిలో అపరిశుభ్రత ప్రాంతం

శింగనమల, మార్చి 9: డెంగీ జ్వరం జనాన్ని వణికిస్తోంది శింగనమల మండలంలో పలువురు డెంగీబారిన పడ్డారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మరో ఐదుగురు చిన్నారులను శనివారం అనంతపురం పెద్దాసుపత్రికి రెఫర్ చేశారు. సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి, ఆమె కుమారులు రోహిత్, మోహిత్ డెంగీ బారిన పడ్డారు. వీరు అనంతపురంలో చికిత్స పొందుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన జహ్నవి, పూజిత, శింగనమల బోయవీధి చెందిన చిన్నారి లక్ష్మి డెంగీతో ఆస్పత్రిలో చేరారు. అనంతపురం పెద్దాసుపత్రిలో శుక్రవారం చేరిన కుందన్ యాదవ్, మంగళ యశ్వంత్, అశ్విత, చరణ్‌కు చికిత్స కొనసాగుతోంది.

పల్లెల్లో అపరిశుభ్రత

శింగనమల మండలంలోని పలు గ్రామాల్లో అపరిశుభ్రత కారణంగా దోమలు ప్రబలాయని, ఇదే డెంగీకి కారణమని అంటున్నారు. మురుగునీటి కాలువలను శుభ్రం చేయడంలేదు. పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు అందడం లేదు. పంచాయతీలో నిధులు లేవు. వెరసి.. గ్రామాలలో పారిశుధ్య పనులు అటకెక్కాయి. ఎక్కడ చూసినా మురుగునీరు, చెత్త దిబ్బలు కనిపిస్తున్నాయి. అపరిశుభ్ర వాతావరణం కారణంగా దోమలు విజృంభిస్తున్నాయి.

స్పందించిన అధికారులు

శింగనమల మండలంలో డెంగీ విజృంభణ గురించి ఆంధ్రజ్యోతిలో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శింగనమల, సి.బండమీదపల్లిలో పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది పర్యటించారు. మురుగునీటి కాలువల్లో క్రిమి సంహారక మందును పిచికారీ చేశారు. ఇంటింటికీ వెళ్లి జ్వరపీడితుల వివరాలు సేకరించారు. మెడికల్ ఆఫీసర్ శంకర్‌నాయక్, ఈఓపీఆర్‌డీ మురళికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించారు.

వైరల్ అంటే.. రెఫర్

శింగనమల మండలంలో వైరల్ ఫీవర్‌తో ఏ ఒక్కరు ఆస్పత్రికి వెళ్లినా అనంతపురానికి రెఫర్ చేస్తున్నారు. శింగనమల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.. పేరుకు మాత్రమే 24 గంటల ఆసుపత్రులు. ఇక్కడ రాత్రిళ్లు వైద్యులు అదుబాటులో ఉండటం లేదు. జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి, పరీక్షిస్తున్నారు. ఆ తరువాత అనంతపురం రెఫర్ చేస్తున్నారు. గత 20 రోజులుగా మండలంలో జ్వరపీడితుల సంఖ్య పెరుగుతోంది. ఇలాంటి సమయంలోనైనా ఆస్పత్రులలో వైద్యులు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుతున్నారు.





శింగనమలలో ఇంటింటా జ్వరాల సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అన్నదమ్ములు రోహిత్,మోక్షిత్

సోదనపల్లి గ్రామానికి చెందిన చిన్నారి



ఆర్టీసీ బస్టాండ్‌లో వేచి ఉన్న ప్రయాణికులు



ఆర్టీసీ బస్సులు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు

'సిద్ధం' ఎఫెక్ట్

ఉరవకొండలో ఆర్టీసీ బస్సులు లేక ప్రజల ఇక్కట్లు

ఉరవకొండ, మార్చి 9: సిద్ధం ముగింపు సభకు ఆర్టీసీ బస్సులు వెళ్లడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటీవల అధికారపార్టీ సభలు ఎక్కడ జరిగితే అక్కడికి ఆర్టీసీ బస్సులు తరలించడం రివాజుగా మారింది. ప్రయాణికుల గురించి పట్టించుకోకుండా ఆర్టీసీ బస్సులను తరలించారు. ఉరవకొండ డిపో నుంచి 15 బస్సులు బాపట్ల జిల్లాలో జరిగే సిద్ధం సభకు పంపారు. దీంతో ఉరవకొండ బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి బస్సుల కోసం నిరీక్షించారు. చంటి బిడ్డలతోనే మహిళలు, వృద్ధులు పడిగాపులు కాశారు.

శైవభక్తులకు ఇబ్బందులు

పుట్టపర్తి, మార్చి 9 : వైసీపీ సిద్ధం సభకు తరచూ ఆర్టీసీ బస్సులు తరలిస్తుండంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా మేదరమెట్లలో నిర్వహిస్తున్న సిద్ధం సభకు జిల్లా నుంచి వంద ఆర్టీసీ బస్సులు కేటాయించారు. బస్సులు శనివారమే తరలి వెళ్లాయి. శివరాత్రి పండగకు ఇతర రాష్ట్రాల నుంచి సొంత గ్రామాలకు వచ్చిన ఉద్యోగులు, వ్యాపారస్థులు, ఆదివారం తిరిగి వెళ్లడానికి బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రజా రవాణా పేరుతో నిర్వహిస్తున్న బస్సులు పార్టీ కార్యక్రమాలకు వినియోగించడంపై పలువురు విమర్శిస్తున్నారు. అసలే కొత్త జిల్లా బస్సుల కొరత, పలు ప్రాంతాలకు బస్సు సర్వీసులు లేక ఇబ్బందులు పడుతున్నా అధికార పార్టీ వారి ఇబ్బందులు పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు బస్సులు పంపడంపై ఇదెక్కడి చోద్యం అంటూ ప్రశ్నిస్తున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

టీడీపీతోనే యువతకు ఉపాధి

● విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు

పుట్టపర్తి, మార్చి 9 : రాష్ట్రంలో తెలుగుదేశం పరిపాలనలో మాత్రమే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని ఆ పార్టీ నాయకులు రామాంజనేయులు, అంబులెన్స్ రమేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన వారు ఐదేళ్ల వైసీపీ పాలనలో యువతకు ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలస వెళ్లారన్నారు. వైసీపీ అధికారంలో రాజధాని అమరావతిని నిర్వీర్యం చేశారని, మూడు రాజధానుల పేరిట పరిపాలన విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో యువతీ యువకులు టీడీపీకి ఓటు వేసి ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. దౌర్జన్యాలు, దోపిడీలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓబులరెడ్డి, మనోహర్, మురళి చౌదరి, సుధీర్, మహేష్‌రెడ్డి, గణేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే టీడీపీ ధ్యేయం

● చంద్రబాబుతోనే యువతకు ఉపాధి అవకాశాలు ● టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి రూరల్, మార్చి 9: బడుగుబలహీన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశంపార్టీ ధ్యేయమని అని టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డు గోపురం రెండవరోడ్డులో 'బాబుష్యూరిటీ భవిష్యత్తు'కు గ్యారెంటీపై ఆయన ప్రచారాన్ని చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి బడుగుబలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తోందని, చంద్రబాబు నాయుడు వారికే ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. బలహీన వర్గాల వారికి చట్టసభల్లో అధిక ప్రాధాన్యం కావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అయితేనే సాధ్యమన్నారు. ముఖ్యంగా బీసీ యువత తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, నిరుద్యోగ యువత భవిష్యత్తు బాగుపడాలన్నా, బాబు ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ఓటు యువత భవిష్యత్తును నిర్దేశించే వజ్రాయుధమని యువత బాగా అలోచించి తమ భవిష్యత్తుకు భరోసా కల్పించే విజనరీ నాయకున్ని గెలిపించాల న్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పచ్చా మల్లికార్జున, మూర్తి జయరాం, నరిసింహులు, యువనాయకులు నాగరాజు, రమేష్, హరి, అంజి, నాయుడు, ఓబులేసు, హరిప్రసాద్, పాల్గొన్నారు.



బాబుష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీపై అవగాహన కల్పిస్తున్న టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి అదినారాయణ

నెలరోజులు పూర్తి చేసుకున్న అన్నక్యాంటీన్

పేదలకు 5 రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టాలన్న సదుద్దేశంతో టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నాక్యాంటీన్ నిర్విరామంగా నెలరోజులు పూర్తి చేసుకుంది. టీడీపీ సీనియర్ నాయకులు పెదరాసు సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు బోజనం వడ్డించారు. నాయకులు మారాల చెన్నప్ప నాయుడు, రాజేష్, అశోక్, చంద్ర, అరవింద్, ఈశ్వర్, సంతోష్, రమణ పాల్గొన్నారు

టీడీపీ ఉత్తమ కార్యకర్తగా గుత్తా గోపాల్ నాయుడు



నారాలోకేష్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న గుత్తా గోపాల్‌నాయుడు

కదిరి, మార్చి 9 : తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా నల్లచెరువు మండలానికి గుత్తా గోపాల్ నాయుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం కదిరిలో జరిగిన శంఖారావం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలతో పాటు సూపర్‌సిక్స్ కార్యక్రమం విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లినందుకు గుర్తింపుగా ఉత్తమ కార్యకర్తగా ప్రశంసాపత్రాన్ని అందించారు. తమకు సహకరించిన కదిరి టీడీపీ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్‌కు గోపాల్‌నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ కార్యకర్తకు కందికుంట నివాళి

కదిరి అర్బన్, మార్చి 9: టీడీపీ కార్యకర్త మృతి చెందడంతో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ నివాళి అర్పించారు. మండలం పట్నం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త క్రిష్టప్ప(53) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కందికుంట గ్రామానికి వెళ్లి ఆయనకు నివాళి అర్పించి కు టుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడద్దని అండగా ఉంటామన్నారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలున్నారు.

నేడు ఘంటసాల వర్ధంతి

ధర్మవరం, మార్చి 9: పట్టణంలోని కళాజ్యోతిలో ఆదివారం సాయంత్రం ఘంటసాల 50వ వర్ధంతిని నిర్వహించనున్నారు. కళాజ్యోతిసంస్థ అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి రామకృష్ణ ప్రకటించిన మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్అండ్‌బీ ఈఈ సంజీవయ్య హాజరవుతారన్నారు. కాకినాడకు చెందిన పీవీరమణ బృందం ఘంటసాల పాటల కచేరీ ఉంటుందన్నారు.

నేడు భవిష్యత్తు గ్యారెంటీ

ధర్మవరం, మార్చి 9: పట్టణంలోని గాంధీనగర్‌లో ఆదివారం బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 8.45 గంటలకు గాంధీనగర్ మారుతీ రాఘవేంద్ర స్వామి కల్యాణ మండపం నుంచి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు, వార్డు, క్లస్టర్, యూనిట్, సెక్షన్ ఇన్‌చార్జిలతో పాటు తెలుగుమహిళలు, అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నియామకం

పుట్టపర్తి, మార్చి 9: కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా మోహన్, కోకోఆర్డినేటర్‌గా నాగవరుణ్‌శెట్టిని నియమించారు. ఈ మేరకు ఏపీ కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్‌పర్సన్ రాకేష్ కొట్టి శనివారం ప్రకటించారు.



వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం

ధర్మవరం, మార్చి 9: పట్టణంలోని కదిరి గేటు వద్ద గల వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం శనివారం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు వేడుకలను నిర్వహించారు. ఊరేగింపు ఆలయం నుంచి నాగులకట్ట వీధి, సీతారాముల వీధి, పాగాల బాలప్ప, సత్రం వీధి, పోతులయ్య స్వామివీధి గుండా నిర్వహించారు.

ఘనంగా వీరనారాయణస్వామి పరుష

బత్తలపల్లి, మార్చి9: మండలంలోని రామాపురం గ్రామంలో వీరనారాయణ స్వామి పరుష శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారిని స్థానిక చిత్రావతి నది వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారు భవిష్యవాణి తెలిపారు.



ప్రత్యేకాలంకరణలో వీరనారాయణస్వామి

నల్లలమ్మ గద్దె మీద జాతర

ముదిగుబ్బ, మార్చి9: మండల కేంద్రంలోని పాతూరులో వెలసిన గ్రామదేవత పెద్దమ్మతల్లి జాతర రెండోరోజు ఘనంగా నిర్వహించారు. శనివారం గుండోళ్ల బావి వద్ద వెలసిన, నల్లలమ్మ గద్దెమీద పెద్దమ్మతల్లిని పల్లకీపై ఊరేగించారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్థానికులే కాకుండా కడప జిల్లా, తెలంగాణ, కర్ణాటకల నుంచి వచ్చిన భ క్తులు అమ్మవారికి జ్యోతులు, బోనాలతో మొక్కు లు తీర్చుకున్నారు. సాయంత్రం పెద్దమ్మ స్వామి పల్లకిని ఊరేగింపుగా తీసుకొచ్చి, యథాస్థానంలో కూర్చోబెట్టారు.



పూజలందుకుంటున్న పెద్దమ్మ తల్లి

శ్రీరామ దేవాలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న నరేష్

బుక్కపట్నం, మార్చి 9: మండలంలోని చింతలయ్యగారిపల్లి శ్రీరామ దేవాలయానికి తెలుగు యువత మండల అధ్యక్షుడు సాకే నరేష్ శనివారం విరాళం అందజేశారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముల వారి దేవాలయానికి తనవంతు సహాయంగా రూ.10వేలు నగదును ఆలయకమిటీ సభ్యులకు అందించినట్లు ఆయన తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రచారానికి తరలిరండి : టీడీపీ

రొద్దం, మార్చి 9 : తెలుగుదేశం పార్టీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత ప్రచారానికి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని టీడీపీ నాయకుడు మాధవనాయుడు శనివారం ఓ ప్రకటనలో కోరారు. సవిత ఆదివారం రొద్దం మండల పరిధిలోని శ్యాపురం, బీదానిపల్లిల్లో ప్రచారం ప్రారంభిస్తారన్నారు. మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, తెలుగు మహిళలు ఉదయం 9గంటలకు శ్యాపురానికి తరలిరావాలని కోరారు.

నేడు పరిపూర్ణానంద స్వామి పర్యటన

రొళ్ల, మార్చి 9: కాకినాడ శ్రీపీఠం అధిపతి పరిపూర్ణానంద స్వామీజీ ఆదివారం మండలంలోని పలు దేవాలయాలను సందర్శించనున్నట్లు బీజేపీ సీనియర్ నాయకుడు ముద్దరాజు శనివారం తెలిపారు. మహా శివరాత్రి వేడుకల సందర్భంగా స్వామీజీ హేమావతిలో హెంజేరు సిద్దేశ్వరస్వామిని సందర్శిస్తారని తెలిపారు. అనంతరం రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మిని, కొత్తపాళ్యం వెంకటేశ్వర స్వామిని, నీలకంఠాపురం నీలకంఠేశ్వరస్వామి ని సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్న సీఎంగట్ట గ్రామంలో నిర్వహించే ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి టీడీపీ, జనసేన పార్టీ, బీజేపీ నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

పేదలందరికీ ఉచిత వైద్యమే ధ్యేయం

బాబాయ్య దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా

పెనుకొండ, మార్చి 9 : నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలన్నదే తమ ధ్యేయమని బాబ య్య దర్గా వంశ పారంపర్య పీఠాధిపతి తాజ్‌బాబా పేర్కొన్నారు. బాబయ్యదర్గా సమీపంలోని సందల్‌మహాల్‌లో శనివారం కాబోయే పీఠాధిపతి నజీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రస్తుత పీఠాధిపతి కుమార్తె సయ్యద్ తౌకీరత బస్సుమ్ అధ్యక్షతన ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. బెంగళూరుకు చెందిన సప్తగిరి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో గుండెజబ్బులు, న్యూరో సర్జరి, కిడ్నీలో రాళ్లు, క్యాన్సర్ మొదలైన రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరం లో దాదాపు 500మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె జబ్బులకు సంబంధించి 20మంది రోగులను ఆపరేషన్ల కోసం సప్తగిరి సూర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జాబిలి చాంద్‌బాష, టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూక్‌ఖాన్, బాబా, అహ్మదీ, గాలిబ్, శెక్షా, జింకాగౌడ్, దాదు, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యల తిష్ట

● ఇబ్బంది పడుతున్న రోగులు ● పట్టించుకోని అధికారులు



నల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

నల్లచెరువు, మార్చి 9: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు తిష్ట వేశాయి. దీంతో రోగులు సరైన చికిత్స అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం తాగునీటి ఏర్పాట్లు లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు పడరాని పాట్లు పడుతున్నారు. సిబ్బంది కూడా అరకొరగానే ఉండడంతో రోగులకు సరైన సేవలు అందడం లేదు. ఆస్పత్రిలో రెండు స్టాఫ్ నర్సులు, ఒక సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్టాఫ్ నర్సులు లేని కారణంగా రాత్రి సమయంలో ప్రసవాలకోసం వచ్చే మహిళలను ఉన్న సిబ్బంది కదిరికి రెఫర్ చేస్తున్నారు. ఆ సమయంలో కదిరికి వెళ్లాలంటే వారి ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. దీంతో చాలామంది ఈ ఆస్పత్రికి రావడమే మానేశారు. ఈఆరోగ్య కేంద్రంలో గతంలో ప్రతినెలా పది ప్రసవాల కేసులుండేవి. ఇపుడు ఒకటి లేదా రెండు మాత్రమే వస్తున్నాయని సిబ్బంది అంటున్నారు. అలాగే మరుగుదొడ్లు కూడా సరిగా లేవు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలిసినా సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది

● నగేష్, నల్లచెరువు వీవర్స్‌కాలనీ



నాకు పక్షవాతం వచ్చింది. వారానికి ఒక సారి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స కోసం వెళ్తుంటాను, అక్కడ తాగు నీటి ఏర్పాట్లు లేవు, సరైన మరుగు దొడ్లు లేవు. దీంతో తీవ్ర ఇబ్బందిగా ఉంది. సిబ్బంది లేకపోవడంతో సరైన చికిత్స అందడం లేదు.

సిబ్బంది లేని మాట వాస్తవమే

● కల్పన, వైద్యాధికారిణి



ఈ ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులున్నారు. ఇద్దరు స్టాఫ్ నర్సులు లేని కారణంగా ఇబ్బందిగా ఉంది. మౌలిక సదుపాయలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నమాట వాస్తవమే. సమస్యను సంబంధితాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నాడు నేడు కింద కొన్ని పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఇన్వర్టర్లు అమర్చకపోవడంతో కంప్యూటర్లు కాలిపోతున్నాయి. ఫ్రిజ్‌లు కూడా పనిచేకపోవడంతో వ్యాక్సిన్ సామర్థ్యం కోల్పోతోంది.

నేడు విద్యుత్ కోత

మడకశిరటౌన్, మార్చి 9: రొళ్ల, అగళి మండలాల పరిధిలోని 33 కేవీ లైన్ అత్యవసర మరమ్మతుల కారణం గా ఆయా మండలాల్లో ఆదివారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీ సుబ్రహ్మణ్యం తెలిపా రు. రొళ్ల, రత్నగిరి, బీజీహళ్లి సబ్‌స్టేషన్ పరిధి లో... అగళి మండల పరిధిలోని అగళి, మ ధూడి, హుళ్లికెరదే వరహళ్లి విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే రామనహళ్లి సబ్‌స్టేషన్ పరిధిలో, గుడిబండ మండల పరిధిలోని మం దలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని శనివారం ఒక ప్రకటనలో ఏడీ కోరారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

హిందూపురం అర్బన్, మార్చి 9: త్వరలో జరుగునున్న పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న పట్టణంలోని పాంచజన్య పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పాఠశాల వ్యవస్థాపకులు శ్రీనివాసులు పరీక్షా సామగ్రిని వితరణ చేశారు. పాఠశాలలో శనివారం విద్యార్థుల కు అట్టలు, జామెంట్రీ బాక్స్‌లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ... విద్యార్థులందరూ పరీక్షలను చక్కగా రాసి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. మంచి మార్కులు సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలన్నాడు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మెళకువలు సూచించారు. అనంతరం వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ నందకుమార్, హెచ్‌ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్‌ఎం శశికళ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

● 9మందికి గాయాలు
● కూలి పనులకు వెళ్లి వస్తుండగా ప్రమాదం..



బోల్తాపడిన బొలెరో వాహనం

తాడిమర్రి, మార్చి 9: పొట్ట పూటి కోసం కూలిపనులకు పక్క మండలానికి వెళ్లి తిరిగి వస్తున్న కూలీలు ప్రమాదానికి గురయ్యారు. బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తాపడి ఒకరు మృతిచెందగా తొమ్మిది మందికి గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల మేరకు..తాడిమర్రి మండలం సరిహద్దు లింగాల మండలం పార్నపల్లి గ్రామానికి చెందిన కూలీలు ప్రమాదానికి గురయ్యారు. పెద్దకోట్ల గ్రామంలో చీనికాయలు పీకేందుకు 11మంది వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో పార్నపల్లికి వెళ్తుండగా బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతోఆర్వేటి సుబ్బరాయుడు తీవ్రంగా గాయపడగా అతని బార్య రమణమ్మ అదే గ్రామానికి చెందిన పెద్దక్కకు కాళ్లు విరిగాయి. షేక్ నూరికి ఒక చెయ్యి విరిగింది. శివమ్మ, లక్ష్మీనారాయణమ్మ అనే మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సమయానికి అదే దారిలో వెళ్తున్న అంబులెన్స్‌లో గాయపడిన వారిని బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి చేరుకునేలోగానే సుబ్బరాయుడు(60) మృతి చెందారు. షేక్‌నూరి, తదితరులను అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇటీవలే బత్తలపల్లి నుంచి పార్నపల్లి వైపు వెళ్లే రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. వాటి పక్కన మట్టి వేయగా అవి పూర్తిగా సెట్ కాకపోవడంతో బొలెరో వాహనం అదుపు తప్పినట్లుగా క్షతగాత్రుల బంధువులు తెలిపారు. కాగా ప్రమాదం జరిగిన ఐదు నిమిషాల్లోగా తాడిమర్రి పోలీస్‌స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. సిబ్బంది అంతా చిల్లవారిపల్లిలోని కాటకోటేశ్వరి స్వామి ఉత్సవాలకు బందోబస్తుకు వెళ్లి తిరిగి వస్తూ గాయపడిన వారిని అంబులెన్స్‌లో తరలించగలిగారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



గాయపడిన సుబ్బరాయుడు | పెద్దక్క | రమణమ్మ

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి'



బీసీ హాస్టల్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం

అగళి, మార్చి 9 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రెడ్డి వారి శంకర్‌నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో రెండోరోజు జరు గుతున్న టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కార్యక్ర మాన్ని మొక్కలు నాటిన తర్వాతే ప్రారంభించాలని సూ చించారు. చెట్టు మానవ జీవితానికి మనుగడ అన్నారు. అనంతరం ఆయ న టాస్ వేసి టోర్నీ ప్రారంభించారు. స్వచ్ఛభారత్‌లో భా గంగా గ్రీన్ భారత్ చేయడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయమన్నారు. అదేవిధంగా బీసీ హాస్టల్లో వా ర్డెన్ సికిందర్‌బాష ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. కా ర్యక్రమంలో ఏటీఎఫ్ నాయకుడు సూర్య నా రాయణరెడ్డి, గ్రీన్‌భారత్ ఏరియా అధ్యక్షులు కామ రాజు, హాస్టల్ వార్డెన్ సికిందర్ బాష, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలి

ఏఈఈకి ఏఐకేకేఎంఎస్ వినతి

హిందూపురం అర్బన్, మార్చి 9: వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని అఖిల భారత రైతు, వ్యవసాయ కూలీ సంఘం(ఏఐకేకేఎంఎస్) జిల్లా నాయకుడు రంగనాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణం లోని వీడీ రోడ్డులో ఉన్న ఏడీ కార్యాలయంలో ఏఈఈ నాగన్నకు వినతి అందించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకులు మాట్లాడుతూ... వ్యవసాయానికి 9 గంటలు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తామని గతంలో చెప్పిన వైసీపీ పాలకులు, అధికారంలోకి వచ్చాక ఏడు గంటలు మాత్రమే ఇస్తున్నారన్నారు. అది కూడా సక్రమంగా ఇవ్వడంలేదని ఆగ్రహించారు. దేశం బాగుండాలంటే అన్నంపెట్టే రైతులు బాగుండాలన్నారు. అలాంటి రైతుల జీవనాధారమైన వ్యవసాయానికి కనీసం 9 గంటల నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొద్ది రోజులు మాత్రమే ఏడు గంటలు విద్యుత్ ఇస్తామని విద్యుత్ అధికారులు చెప్పారని, ఇంకెన్నాళ్లు ఇలా రెండు గంటలు కోతలు విధిస్తారని ప్రశ్నించారు. అదే విధంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయకూడదని కోరారు. విద్యుత్‌ను పగటి పూట మాత్రమే అందించాలన్నారు. రాత్రి పూట విద్యుత్ సరఫరాచేస్తే రైతులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐకేకేఎంఎస్ జిల్లా నాయకులు సంజీవరాయప్ప, పట్టణ నాయకులు రవీంద్ర, నాగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

తురకలాపట్నంలో ఉట్లపరుష

రొద్దం, మార్చి 9 : మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని తురక లాపట్నం గ్రామంలో వెల సిన శివాలయం వద్ద ఉట్ల పరుష మహోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ప్రతియేడాది మహాశివ రా త్రి మరుసటి రోజు ఉట్లపరుషను నిర్వహించడం ఆనవాయితీ. గ్రామంలోని పెద్దలు, మహిళలు, పిల్లలు, శివాలయంలో పూజలు నిర్వహించి ఉట్లమాను ఎక్కే కార్యక్రమాన్ని చేప ట్టారు. యువత కేరింతలు కొడుతూ ఉట్లమాను ఎక్కేందుకు పోటీ పడ్డారు. గోపాల్ అనే వ్యక్తి ఉట్ల మానును అధిరోహిం చాడు.



ఉట్లమాను ఎక్కుతున్న యువకులు

గోతిలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

గుత్తి, మార్చి 9: పట్టణంలోని గుత్తిఆర్ఎస్‌లో ముస్లిం శ్మశాన వాటిక సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు గోతిలో పడి శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు రెండు రోజులుగా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భిక్షాటన చేశాడన్నారు. మృతుడి వయస్సు 55 సంవత్సరాలు ఉంటుందని, మృతదేహంపై పంచె, షర్ట్ ఉన్నాయన్నారు. మృతుడు ఏ ప్రాంతానికి చెందిన వాడో తెలియరాలేదన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రచారానికి తరలిరండి : టీడీపీ

రొద్దం, మార్చి 9 : తెలుగుదేశం పార్టీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత ప్రచారానికి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని టీడీపీ నాయకుడు మాధవనాయుడు శనివారం ఓ ప్రకటనలో కోరారు. సవిత ఆదివారం రొద్దం మండల పరిధిలోని శ్యాపురం, బీదానిపల్లిల్లో ప్రచారం ప్రారంభిస్తారన్నారు. మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, తెలుగు మహిళలు ఉదయం 9గంటలకు శ్యాపురానికి తరలిరావాలని కోరారు.

నేడు పరిపూర్ణానంద స్వామి పర్యటన

రొళ్ల, మార్చి 9: కాకినాడ శ్రీపీఠం అధిపతి పరిపూర్ణానంద స్వామీజీ ఆదివారం మండలంలోని పలు దేవాలయాలను సందర్శించనున్నట్లు బీజేపీ సీనియర్ నాయకుడు ముద్దరాజు శనావారం తెలిపారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా స్వామీజీ హేమావతిలో హెంజేరు సిద్దేశ్వరస్వామిని సందర్శిస్తారని తెలిపారు. అనంతరం రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మిని, కొత్తపాళ్యం వెంకటేశ్వర స్వామిని, నీలకంఠాపురం నీలకంఠేశ్వరస్వామిని సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్నా సీఎంగట్ట గ్రామంలో నిర్వహించే ఆత్మీయ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి టీడీపీ, జనసేన పార్టీ, బీజేపీ నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

మడకశిరటౌన్, మార్చి 9: రొళ్ల, అగళి మండలాల పరిధిలోని 33 కేవీ లైన్ అత్యవసర మరమ్మతుల కారణంగా ఆయా మండలాల్లో ఆదివారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. రొళ్ల, రత్నగిరి, బీజీ హళ్లి సబ్‌స్టేషన్ పరిధిలో... అగళి మండల పరిధిలోని అగళి, మధూడి, హళ్లికెరదేవరహళ్లి విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే రామనహళ్లి సబ్‌స్టేషన్ పరిధిలో, గుడిబండ మండల పరిధిలోని మందలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శనివారం ఒక ప్రకటనలో ఏడీ కోరారు.

టీడీపీ ఉత్తమ కార్యకర్తకు లోకేశ్ ప్రశంస



చంద్రశేఖర్ గౌడ్‌కు ప్రశంసాపత్రం ఇస్తున్న నారాలోకేశ్

రొద్దం, మార్చి 9 : టీడీపీ ఉత్తమ కార్యకర్తగా తాను ఎంపికకావడంతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ ప్రశంసించినట్లు మండలంలోని దొడగట్ట గ్రామానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. పెనుకొండలో గురువారం జరిగిన శంఖారావం సభలో నారాలోకేశ్ తనకు ఉత్తమ కార్య కర్త ప్రశంసాపత్రాన్ని అందజేసి పార్టీకోసం మరింత కష్టపడాలని కోరారన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత అభినందించినట్ల తెలిపారు.

పేదలందరికీ ఉచిత వైద్యమే ధ్యేయం

బాబాయ్య దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా

పెనుకొండ, మార్చి 9: నిరుపేదలకు ఉచిత వైద్యసేవలు అందించాలన్నదే తమ ధ్యేయమని బాబయ్య దర్గా వంశ పారంపర్య పీఠాధిపతి తాజ్‌బాబా పేర్కొన్నారు. బాబయ్యదర్గా సమీపంలోని సందల్‌మహాల్‌లో శనివారం కాబోయే పీఠాధిపతి నజీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రస్తుత పీఠాధిపతి కుమార్తె సయ్యద్ తౌకీరత బస్సుమ్ అధ్యక్షతన ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. బెంగళూరుకు చెందిన సప్తగిరి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో గుండెజబ్బులు, న్యూరో సర్జరీ, కిడ్నీలో రాళ్ల, క్యాన్సర్ మొదలైన రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరం లో దాదాపు 500మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గుండె జబ్బులకు సంబంధించి 20మంది రోగులను ఆపరేషన్ల కోసం సప్తగిరి సూర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జాబిలి చాంద్‌బాషా, టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్‌ఫారూక్‌ఖాన్, బాబా, అహ్మదీ, గాలిబ్, శెక్షా, జింకాగౌడ్, దాదు, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

స్పెయిన్ దేశస్థుల పర్యటన



గ్రామస్థులతో సమావేశమైన స్పెయిన్ దేశస్థులు

రొళ్ల, మార్చి 9: మండలంలోని జీఎస్ పాళ్యం గ్రామాన్ని శనివారం 30 మంది స్పెయిన్ దేశస్థులు సందర్శించారు. గ్రామంలో అభివృద్ధితోపాటు పిల్లల భవిష్యత్తుకు వారు నడుం బిగించారని ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. గ్రామంలో ఆర్డీటీ తరపున పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏటీఎల్ ఓబుళేషు, స్పెయిన్ ప్రతినిధులు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి'



బీసీ హాస్టల్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం

అగళి, మార్చి 9 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రెడ్డివారి శంకర్‌నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రెండోరోజు జరుగుతున్న టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కార్యక్రమాన్ని మొక్కలు నాటిన తర్వాతే ప్రారంభించాలని సూచించారు. చెట్టు మానవ జీవితానికి మనుగడ అన్నారు. అనంతరం ఆయన టాస్‌వేసి టోర్నీ ప్రారంభించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రీన్ భారత్ చేయడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయమన్నారు. అదేవిధంగా బీసీ హాస్టల్లో వార్డెన్ సికిందర్‌బాష ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఏటీఎఫ్ నాయకుడు సూర్య నా రాయణరెడ్డి, గ్రీన్‌భారత్ ఏరియా అధ్యక్షులు కామరాజు, హాస్టల్ వార్డెన్ సికిందర్ బాష, విద్యార్థులు పాల్గొన్నారు.



పురంలోని బసవనపల్లిలో 40 అడుగుల శివయ్య



లక్ష్మీపురంలో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించిన దృశ్యం



పెనుకొండ కాశీ విశ్వేశ్వరాలయంలో గిరిజా కల్యాణమహోత్సవం





నానెప్పనగర్‌లో బంగారు కిరీటంతో షిర్డీసాయి, ఆలయంలో శివుడికి సామూహిక అభిషేకాలు



బసవనపల్లిలోని ఆలయంలో పూజలందుకున్న లింగాలు

భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

హిందూపురం అర్బన్, మార్చి 9: మహాశివరాత్రిని పురస్కరించుకుని శుక్ర, శనివారాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేపట్టి శుక్రవారం రాత్రి జాగారణతో ఆలయాలు దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు స్వయంగా అభిషేకాలు చేశారు. శివుడికి సంబంధించి నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ పరిధిలోని నానెప్పనగర్ షిర్డీ సాయి ఆలయంలో షిర్డీసాయికి, శివలింగానికి భక్తులు స్వయంగా క్షరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాబా మూలవిరాట్‌ను బంగారు కిరీటంతో అలంకరించారు. భజనలు చేశారు. త్యాగరాజనగర్‌లో ఉమానర్మదేశ్వరస్వామి ఆలయంలో సాముహిక అభిషేకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. మేళాపురం ఆంజనేయస్వామి ఆలయంలో 27 అడుగుల స్వామి భారీ విగ్రహాన్ని, బసవనపల్లి శివాలయంలో 40 అడుగుల శివయ్య విగ్రహాన్ని దర్శించేందుకు భక్తులు క్యూ కట్టారు. లక్ష్మీపురం రామ భజన మందింలో శివపార్వతుల కల్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. సూరప్ప కట్ట వద్ద ఉన్న దక్షిణామూర్తిని సుందరంగా అలంకరించారు.

పెనుకొండ : మహాశివరాత్రి వేడుకలను పట్టణం లోని వివిధ శివాలయాలతోపాటు భోగసముద్రం చెరువులోని శివుడి విగ్రహం వద్ద రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. భోగసముద్రం చెరువులో భక్తుల జాగరణ సందర్భంగా శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, స్వరూపానందస్వామి ప్రవచనాలు ఏర్పాటు చేశారు. అలాగే మహాశివుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లేజర్‌షో అమితంగా ఆకట్టుకుంది. అర్చకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గిరిజా కల్యాణమహోత్సవం నిర్వహించారు. అదేవిధంగా శనివారం ఉదయం సామూహిక హోమాలు చేపట్టారు. ఘనగిరి సోమేశ్వరస్వామి, ఐముక్తే శ్వర స్వామి ఆలయాల్లో శనివారం ఉదయం యామపూజలతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

పెనుకొండ రూరల్ : మండలంలోని శివాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి శివరాత్రి పండగ వేడుకలు జరుపుకున్నారు. గొందిపల్లి సమీపంలోని కైలాశ క్షేత్రంలో వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామికి శుక్రవారం నుంచి రెండు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శనివారం పెద్దఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేసినట్లు ఆలయ పూజారి తెలిపారు.

పావగడ: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తాలూకాలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోయి. కావలికొండలోని రామలింగేశ్వరాలయం, నిడిగల్లులోని రామతీర్థం, క్యాతగానగెరె గ్రామంలో శివాలయం, బుద్దారెడ్డిపల్లిలో రామలింగేశ్వరాలయాల్లో శుక్రవారం రాత్రి భక్తులు భజనలు నిర్వహిం చారు. పావగడ బస్టాండులోని ఎస్ఎస్‌కే రంగమందిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పలు పాఠశాల విద్యార్థులు శివుడి వేషధారణ, నృత్యా లతో అలరించారు.



పురంలోని కంఠేశ్వర ఆలయంలో భక్తుల తాకిడి



పెనుకొండ కాశీవిశ్వేశ్వరాలయంలో సామూహిక హోమాలు



పావగడలో నృత్యం చేస్తున్న చిన్నారులు



పెనుకొండలో లేజర్ కిరణాలతో ధ్యానముద్ర శివుడు





పెనుకొండలో చిన్నారి నృత్యప్రదర్శన కళాకారులకు బహుమతులిస్తున్న వేదవ్యాస్

టీడీపీ నాయకులను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న

రొళ్ల, మార్చి 9: మండలంలోని హొట్టేబెట్ట గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులను మాజీ ఎమ్మెల్యే ఈరన్న శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సూపర్‌సిక్స్ పథకాలను గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో వక్కలిగ సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభూషణ్, రవికుమార్, భరత్, రామన్న, ఉగ్రనరసింహప్ప, తదితరులు పాల్గొన్నారు.

మడకశిరటౌన్: టీడీపీ నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న శుక్ర, శనివారాల్లో అమరాపురం మండల పరిధిలోని పలువురు టీడీపీ నేతల ఇళ్లకు వెళ్లారు. టీడీపీ నియోజకవర్గం అభ్యర్థి గెలుపునకు సహకరించాలని కోరారు. టీడీపీ మాజీ జడ్పీటీసీ నరసింహమూర్తి, సీనియర్ నాయకులు శివరుద్రప్ప, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, మండల కన్వీనర్ గణేష్, దాదాపీర్, ప్రసాద్‌ను కలిసినట్లు వారు తెలిపారు. మడకశిర నియోజకవర్గంలో పార్టీ విబేధాలు లేకుండా పార్టీ శ్రేయస్సు కోసం, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ కలిసి రావాలని నాయకులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలి

ఏఈఈకి ఏఐకేకేఎంఎస్ వినతి

హిందూపురం అర్బన్, మార్చి 9: వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని అఖిల భారత రైతు, వ్యవసాయ కూలీ సంఘం(ఏఐకేకేఎంఎస్) జిల్లా నాయకుడు రంగనాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణం లోని వీడీ రోడ్డులో ఉన్న ఏడీ కార్యాలయంలో ఏఈఈ నాగన్నకు వినతి అందించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకులు మాట్లాడుతూ... వ్యవసాయానికి 9 గంటలు నిరంతరాయంగా విద్యుత్ అందిస్తామని గతంలో చెప్పిన వైసీపీ పాలకులు, అధికారంలోకి వచ్చాక ఏడు గంటలు మా త్రమే ఇస్తున్నారన్నారు. అది కూడా సక్రమంగా ఇవ్వడంలేదని ఆగ్రహించారు. దేశం బాగుండాలంటే అన్నంపెట్టే రైతులు బాగుండాలన్నారు. అలాంటి రైతుల జీవనాధారమైన వ్యవసాయానికి కనీసం 9 గంటల నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొద్ది రోజులు మాత్రమే ఏడు గంటలు విద్యుత్ ఇస్తామని విద్యుత్ అధికారులు చెప్పారని, ఇంకెన్నాళ్లు ఇలా రెండు గంటలు కోతలు విధిస్తారని ప్రశ్నించారు. అదే విధంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయకూడదని కోరారు. విద్యుత్‌ను పగటి పూట మాత్రమే అందించాలన్నారు. రాత్రి పూట విద్యుత్ సరఫరాచేస్తే రైతులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐకేకేఎంఎస్ జిల్లా నాయకులు సంజీవరాయప్ప, పట్టణ నాయకులు రవీంద్ర, నాగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

తురకలాపట్నంలో ఉట్ల పరుష



ఉట్లమాను ఎక్కుతున్న యువకులు

రొద్దం, మార్చి 9 : మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని తురకలాపట్నం గ్రామంలో వెలసిన శివాలయం వద్ద ఉట్ల పరుష మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతియేడాది మహాశివ రాత్రి మరుసటి రోజు ఉట్లపరుషను నిర్వహించడం ఆనవాయితీ. గ్రామంలోని పెద్దలు, మహిళలు, పిల్లలు, శివాలయంలో పూజలు నిర్వహించి ఉట్లమాను ఎక్కే కార్యక్రమాన్ని చేపట్టారు. యువత కేరింతలు కొడుతూ ఉట్లమాను ఎక్కేందుకు పోటీ పడ్డారు. గోపాల్ అనే వ్యక్తి ఉట్లమానును అధిరోహించాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- తొమ్మిది మందికి గాయాలు
- కూలి పనులకు వెళ్లి వస్తుండగా ప్రమాదం

తాడిమర్రి, మార్చి 9: పొట్ట పూటి కోసం కూలిపనులకు పక్క మండలానికి వెళ్లి తిరిగి వస్తున్న కూలీలు ప్రమాదానికి గురయ్యారు. బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తాపడి ఒకరు మృతిచెందగా తొమ్మిది మందికి గాయాలయ్యాయి. బాదితులు తెలిపిన వివరాల మేరకు..తాడిమర్రి మండలం సరిహద్దు లింగాల మండలం పార్నపల్లి గ్రామానికి చెందిన కూలీలు ప్రమాదానికి గురయ్యారు. పెద్దకోట్ల గ్రామంలో చీనికాయలు పీకేందుకు 11మంది వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో పార్నపల్లికి వెళ్తుండగా బొలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. దీంతోఆర్వేటి సుబ్బరాయుడు తీవ్రంగా గాయపడగా అతని భార్య రమణమ్మ అదే గ్రామానికి చెందిన పెద్దక్కకు కాళ్లు విరిగాయి. షేక్ నూరికి ఒక చెయ్యి విరిగింది. శివమ్మ, లక్ష్మీనారాయణమ్మ అనే మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. సమయానికి అదే దారిలో వెళ్తున్న అంబులెన్స్‌లో గాయపడిన వారిని బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి చేరుకునేలోగానే సుబ్బరాయుడు(60) మృతి చెందారు. షేక్‌నూరి, తదితరులను అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇటీవలే బత్తలపల్లి నుంచి పార్నపల్లి వైపు వెళ్లే రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. వాటి పక్కన మట్టి వేయగా అవి పూర్తిగా సెట్ కాకపోవడంతో బొలెరో వాహనం అదుపు తప్పినట్లుగా క్షతగాత్రుల బంధువులు తెలిపారు. కాగా ప్రమాదం జరిగిన ఐదు నిమిషాల్లోగా తాడిమర్రి పోలీస్‌స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. సిబ్బంది అంతా చిల్లవారిపల్లిలోని కాటకోటేశ్వరి స్వామి ఉత్సవాలకు బందోబస్తుకు వెళ్లి తిరిగి వస్తూ గాయపడిన వారిని అంబులెన్స్‌లో తరలించగలిగారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ప్రకృతిని దోచేస్తూ... లోకేశ్‌పై విమర్శలా?

వైసీపీ నాయకులపై టీడీపీ నాయకుల ఆగ్రహం



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

హిందూపురం, మార్చి 9 : పంచ భూతాలను అమ్మేస్తున్న మీకు నారాలోకేశ్‌ను విమర్శించే స్థాయి ఎక్కడిదంటూ టీడీపీ నాయకులు అధికార పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జిల్లా పర్యటనలో మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించడంపై వైసీపీ స్థానిక నాయకులు విమర్శలు చేశారు. దీనిని ఖండిస్తూ శనివారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లకుంట అంజనప్ప, టీడీపీ పట్టణాధ్యక్షుడు రమేష్, లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, మునిసిపల్ మాజీ చైర్మన్ అనీల్‌కుమార్ వైసీపీ నాయకులకు వార్నింగ్ ఇచ్చారు. హిందూపురంలో రౌడీయిజంతో దందాలు చేస్తోంది మీరు కాదా, హిందూపురం నుంచి ప్రతిరోజూ వంద టిప్పర్ల ఇసుకను కర్నాటకకు తరలిస్తుండటం నిజం కాదా అన్నారు. దీనివెనుక మంత్రి పెద్దిరెడ్డి హస్తం ఉందా లేదా చెప్పాలన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన అభివృద్ధి మీరు ఐదేళ్లలో చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు. నారాలోకేశ్, బాలకృష్ణపై మాట్లాడే ముందు నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. స్థాయిని మించి మాట్లాడటం పద్ధతి కాదన్నారు. మాజీ మంత్రి అయిన నారాలోకేశ్‌కు పెద్దిరెడ్డిని విమర్శించే స్థాయి లేదని మీరు చెప్పడం సిగ్గుచేటన్నారు. చిలమత్తూరు మండలానికి హంద్రీనీవా ద్వారా నీటిని తీసుకెళ్లేందుకు డీపీఆర్ సిద్ధం చేసినా దానిని ముందుకు తీసుకెళ్లే దమ్ము, ధైర్యం మీకు లేదన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని లేఅవుట్‌లు వేసి వాటి రిజిస్ట్రేషన్ కోసం ఇన్‌చార్జ్ వర్గం వద్ద మోకరిల్లి న నీవా లోకేశ్‌ను విమర్శించేదని కొండూరు వేణుగోపాల్‌రెడ్డిపై మండిపడ్డారు. టీడీపీకి వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారన్నారు. మీ అరాచకాలు ఈ జిల్లా ప్రజలందరికీ తెలుసన్నారు. ఒక్కో నాయకుడిని ఒక్కో దందాను అప్పగించడం నిజం కాదా అన్నారు. మునిసిపల్ మాజీ చైర్మన్ అనీల్‌కుమార్ మాట్లాడుతూ... మీరు ప్రతిసారి గొల్లపల్లి నీటిపై విమర్శలు చేస్తున్నారని, మీకు ధైర్యం ఉంటే గొల్లపల్లి నుంచి వచ్చే నీరు మునిసిపాలిటీకి నిలుపుదల చేసి ఎన్నికలకు పోవాలని సవాల్ విసిరారు. వైసీపీ కార్యాలయం అంగడిలా మారిందని మీ పార్టీ నాయకులే బహిరంగంగా విమర్శలు చేస్తున్నారన్నారు. అలాంటి మీరు మా నాయకులపై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు రామాంజనమ్మ, పరిమళ, ప్రెస్ వెంకటేశ్, అమర్నాథ్, బాబి, నబీరసూల్, రవీంద్రనాయుడు, నవీన్, కోరుముట్ల నాగేంద్ర, ఎస్‌టీసెల్ వెంకటరమణ, ప్రసాద్, రవిచంద్ర, రామాంజి, నెట్టప్ప, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి పలువురి చేరిక



టీడీపీలో చేరిన వారితో సవిత

పెనుకొండ టౌన్, మార్చి 9 : అధికార పార్టీ వైసీపీకి సంబంధించి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే వలసపక్షుల తీరునచ్చక టీడీపీలో చేరామని పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి, పాపిరెడ్డిపల్లికి చెందిన కుటుంబాల వారు పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సవిత వైసీపీకి చందిన 13 కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సవిత పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ లో చేరినవారు మాట్లాడుతూ... టీడీపీ ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి సవిత చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఆమె మంచితనం నచ్చి వైసీపీ వీడి టీడీపీలోకి వచ్చామన్నారు. సవిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నాయకు లు, కార్యకర్తలు ఒక కుటుంబంలోని అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటారని... ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. మరో రెండు రోజుల్లో నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేపడుతామని ఆమె తెలిపారు. ఇప్పటికే వైసీపీ నాయకుల తీరు నచ్చక టీడీపీలోకి వలసలు వస్తున్నారని తెలిపారు. వారందరికీ ప్రాధాన్యమిస్తామని, ఏ ఒక్కరికి అన్యాయం చేయమని ఆమె వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ సూర్యనారాయణ, బీచిగానిపల్లి సర్పంచ్ బాలాజీ, శాసనకోట వెంకటేశ్, శీన, తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు భాస్కర్, మారుతి, సురేష్, వెంకటేశ్, సోమన్న, జీ వెంకటేశ్, గంగప్ప, శ్రీరాములు, గణేష్, నవీన్, సిద్దప్ప, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

టీడీపీ, జనసేన ఉమ్మడి బీసీ డిక్లరేషన్‌పై హర్షం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీఎం పాండురంగప్ప

రొళ్ల, మార్చి 9: వక్కలిగుల అభివృద్ధి కోసం టీడీపీ, జనసేన ఉమ్మడి బీసీ డిక్లరేషన్‌పై ఆ పార్టీ రాష్ట్ర వక్కలిగ కన్వీనర్ వీఎం పాండురంగప్ప హర్షం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల మాట్లాడుతూ... అన్ని రంగాల్లో అన్ని విధాలుగా వెనుకబడ్డ కుంచిటిగ వక్కలిగ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కుంచిటిగ వక్కలిగ సాధికార అధ్యక్షుడు ఈరక్యాతరాయ, ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ, టీడీపీ అధికార ప్రతినిధి జయరామరెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ రామన్న, హిందూపురం పార్లమెంటు డైరెక్టర్ రవికుమార్, రైతు మండల అధ్యక్షుడు పాండురంగప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ



హిందూపురం అర్బన్, మార్చి 9: త్వరలో జరుగునున్న పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న పట్టణంలోని పాంచజన్య పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పాఠశాల వ్యవస్థాపకులు శ్రీనివాసులు పరీక్షా సామగ్రిని వితరణ చేశారు. పాఠశాలలో శనివారం విద్యార్థుల కు అట్టలు, జామెంట్రీ బాక్స్‌లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... విద్యార్థులందరూ పరీక్షలను చక్కగా రాసి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. మంచి మార్కులు సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలన్నాడు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మెళకువలు సూచించారు. అనంతరం వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ నందకుమార్, హెచ్‌ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్‌ఎం శశికళ తదితరులు పాల్గొన్నారు.